




# త్రిబుల్ ఐటీ ప్రవేశాలకు ఎంపికైన ప్రభుత్వ విద్యార్థులు

మహాదేవపూర్ జూన్ 06(వుదయం ప్రతినిధి) : ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు ట్రిపుల్ ఐటి ప్రవేశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు తోపాటు పలువురు నాయకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను త్రిబుల్ ఐటీ ప్రవేశాల్లో జిల్లాలోనే అత్యధికంగా నలుగురు విద్యార్థులు మహదేవపూర్ బాలికల పాఠశాల నుండి అర్హత సాధించినట్లు తెలిపారు ఎస్ జీ కుమారి గరిటె రితిక,మహ్మద్ రిమ్షా ,మోటం అక్షిట్, త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికయ్యారని అన్నారు. మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎంపికవడం గర్వకారణమని అన్నారు ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సరిత, మడక మధు, సుధారాణి సరితా దేవి హోలీ పాషా శ్రీనివాస్ వసుదప్రియ వీరేశం సమ్మయ్య లీలారాణి రజిత సాహిదా బేగం ప్రసూన దీపిక పూర్ణిమ ఆంజనేయులు అజ్మత్ పాషా తదితరులు అభినందించారు

# జాతీయ సమైక్యత శిబిరానికి విద్యార్థి ఎంపిక!



కాజీపేట, జూన్ 06 (వుదయం ప్రతినిధి) :
జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో మే 15 నుండి 25 వరకు నిర్వహించిన ప్రత్యేక జాతీయ సమైక్యత శిబిరంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్సీసీ క్యాడెట్ శివకుమార్ పాల్గొని ఉత్తమ క్యాడెట్‌గా ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం తన ఛాంబర్‌లో శివకుమార్‌ను అభినందించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్యాడెట్ల మధ్య ప్రతిభ కనబర్చి ఉత్తమ క్యాడెట్‌గా గుర్తింపు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరింత విస్తరించేందుకు శివకుమార్ చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి భావనలను పెంపొందించడంలో ఎన్సీసీ కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్సీసీ ఫ్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో మానవ అక్రమ రవాణా మాదకద్రవ్యాల నివారణపై అవగాహన





భూపాలపల్లి జూన్ 06(వుదయం విలేకరి)
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో శనివారం పోలీసులు ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు మానవ అక్రమ రవాణా మరియు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎస్ పోలీసులు మాట్లాడుతూ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరేకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారిందని, ఉద్యోగాలు, విద్య, వివాహాల పేరుతో మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికల ద్వారా వచ్చే అనుమానాస్పద ఆఫర్లను నమ్మవద్దని, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ, సామాజిక జీవితాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, తమ స్నేహితులు కూడా ఈ దుష్ప్రవర్తనలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా డయల్-100, 8712658111 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, సీసీఎస్ పోలీసులు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లను ఆదుకోవాలి, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి!

**ప్రభుత్వానికి బీఏఐ జాతీయ ఉపాధ్యక్షులు వేముల సత్యమూర్తి డిమాండ్**

**జూన్ 18న తదుపరి కార్యాచరణ ప్రకటన**




హనుమకొండ, జూన్ 06 (వుదయం ప్రతినిధి) : దేశ ప్రగతిలో భాగస్వాములవుతున్న కాంట్రాక్టర్లను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ రంగ బిల్లులను వెంటనే విడుదల చేయాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (దీూ×) జాతీయ ఉపాధ్యక్షులు వేముల సత్యమూర్తి డిమాండ్ చేశారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.?ఈ సందర్భంగా వేముల సత్యమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వాలు చేపట్టే మౌలిక సదుపాయాలు, రహదారులు, భవనాల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు సొంత నిధులు, బ్యాంకు రుణాలు తెచ్చి సకాలంలో పూర్తి చేస్తున్నారని తెలిపారు. అయితే, పనులు పూర్తయినా నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీల భారం పెరిగి, కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు.? పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల నిర్మాణ పనుల బిల్లులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే క్లియర్ చేయాలి.? బిల్లుల చెల్లింపుల్లో పారదర్శకత కోసం, పనులు పూర్తయిన నిర్దిష్ట గడువులోనే నిధులు విడుదలయ్యేలా శాశ్వత జీవో తీసుకురావాలి.?ప్రత్యేక చొరవ: కాంట్రాక్టర్లను నష్టాల నుంచి, బ్యాంకుల జప్తుల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి.?"నిర్మాణ రంగం కుప్పకూలితే దానిపై ఆధారపడ్డ లక్షలాది మంది కార్మికుల జీవితాలు అంధకారమవుతాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లుల సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని బీఏఐ జాతీయ ఉపాధ్యక్షులు వేముల సత్యమూర్తి అన్నారు.

జూన్ 18న కీలక నిర్ణయం కాంట్రాక్టర్ల సమస్యలపై ప్రభుత్వం ఈలోగా సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, తమ హక్కుల సాధనకై దేశవ్యాప్తంగా లేదా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బిల్డర్లు, కాంట్రాక్టర్లందరినీ ఏకం చేసి జూన్ 18న ఉమ్మడి కార్యాచరణను ప్రకటించనున్నట్లు ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో బీఏఐ తెలంగాణ రాష్ట్ర మాజీ చైర్మన్లు బి. సుగుణాకర్ రావు, కట్కూరి దేవేందర్ రెడ్డి, యు. సురేందర్, రాష్ట్ర అడ్వైజర్ కె. ప్రభాకర్ రెడ్డి, వరంగల్ సెంటర్ చైర్మన్ ఈ. మనోజ్, ఇమ్మడి దేవేందర్ రెడ్డి, మాధిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎం.ఎన్. మూర్తి తదితర కాంట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రజా దర్బార్ ప్రధాన లక్ష్యం

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**




జయశంకర్ భూపాలపల్లి జూన్ 06(వుదయం జిల్లా ప్రతినిధి) ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం భూపాలపల్లి మండలం గుర్రంపేట రెవెన్యూ పరిధిలోని గుర్రంపేట, రామ్ నాయక్ తండా, పెద్దాపూర్, బావుసింగ్‌పల్లి, సుబ్బక్కపల్లి గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఐటిడిఎ పి.ఓ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో ఇప్పటివరకు 70 గ్రామాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో సమీక్షించి నాలుగు రోజులలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గత రెండేళ్లలో మహిళా సంఘాలకు రూ.61 వేల కోట్ల రుణాలు అందించామని, ప్రస్తుతం రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభమై రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే మహిళా సదస్సులో 554 బస్సులను మహిళా సంఘాలకు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు సంబంధించిన రూ.600 కోట్ల వడ్డీ బకాయిలను కూడా విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఐటిడిఎ ఆధ్వర్యంలో "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం ద్వారా మహిళల్లో అక్షరాస్యత పెంపొందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉండి మరణించిన మహిళల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా, రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఆసరాగా రూ.5 లక్షల బీమా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని చెప్పారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఒకటి రెండు రోజులు ఆలస్యం అయిన పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. మహిళల కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేపడుతున్నామని, మేడారం జాతర సందర్భంగా రూ.6 కోట్ల వ్యయంతో మహిళా సంఘాలకు వ్యాపారాలు ఏర్పాటు చేయగా వారు రూ.3 కోట్ల లాభాలు ఆర్జించారని వెల్లడించారు. మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రుణ సదుపాయాలు అందిస్తోందన్నారు రామ్ నాయక్ తండా పేరు మార్పు అంశంపై గ్రామసభ తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పరిశీలించి 10 రోజుల్లో మంజూరు చేస్తామని, అవసరమైతే అదనపు ఇళ్లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. ఒంటరి మహిళలు, వృద్ధులకు తొలి విడతలోనే పెన్షన్లు మంజూరు చేస్తామని, గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రైతులు, పేదలు, కార్మికులు, కర్షకుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల అమలుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారని అన్నారు. ఓటరు జాబితా నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, జూలై 31వ తేదీ వరకు ప్రాథమిక ఓటరు జాబితా సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. జాబితాపై ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే ప్రజలు తెలియజేయవచ్చని, వాటిని పరిశీలించిన అనంతరం అక్టోబర్ నెలలో తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం జూన్ 12వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ, డిపిఆర్ఓ శ్రీనివాస్ పలు శాఖల జిల్లా అధికారులు, స్థానిక తహసిల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపీడీవో తరుణ్ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపడమే లక్ష్యం.**

**పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ కుమార్.**




పరకాల, జూన్ 06 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో శనివారం నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" వార్డు సభలో ప్రజల నుండి వినతిపత్రాల సేకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక కౌన్సిలర్ బొచ్చు శ్యామల బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హత గల కుటుంబానికి చేరేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా కొత్త పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

వార్డు సభలో ప్రజలు తమ సమస్యలు, అవసరాలు, సంక్షేమ పథకాల దరఖాస్తులకు సంబంధించిన వినతిపత్రాలను అందజేయగా, వాటిని కమిషనర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక కౌన్సిలర్ బొచ్చు శ్యామల బాబురావు మాట్లాడుతూ, వార్డులోని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు వార్డు సభలు సమర్థవంతమైన వేదికలుగా నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో బొచ్చు వెంకటేశ్వర్లు, బొచ్చు వరప్రసాద్, బొచ్చు బిక్షపతి, ఒంటేరు గోపి, చేరిపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# నర్సక్కపల్లి గ్రామసభలో రైతుల సమస్యలపై తీర్మానం

***సర్పంచ్‌కు వినతిపత్రం అందజేసిన రైతు రక్షణ సమితి నేత వరికెల కిషన్‌రావు.***

పరకాల, జూన్ 6 (వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభ రైతుల సమస్యలపై చర్చలకు వేదికగా నిలిచింది. గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, సాగునీటి సౌకర్యాల మెరుగుదల, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాల సకాలంలో అందుబాటు, వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం రైతుల డిమాండ్లతో కూడిన ప్రత్యేక తీర్మానాన్ని గ్రామసభలో ఆమోదింపజేశారు. గ్రామసభ ఆమోదించిన తీర్మాన ప్రతిని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావు గ్రామ సర్పంచ్‌కు అందజేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామసభలో ఆమోదించిన తీర్మానాలను సంబంధిత శాఖలకు పంపించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సర్పంచ్‌ను కోరారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలు రైతుల్లో కొత్త ఆశలు నింపాయని రైతులు పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# యు-విన్ పోర్టల్‌లో గర్భిణీలు, శిశువుల వివరాల నమోదు తప్పనిసరి

**-- డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు**



వరంగల్ టౌన్, జూన్ 06 (వుదయం ప్రతినిధి) : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భిణీలు, ప్రసవించిన తల్లులు, నవజాత శిశువుల వివరాలను ఖ-ఔ×చీ (యు-విన్) పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ.. గర్భిణీల నమోదు, ప్రసవ వివరాలు, జనన సమయంలో ఇచ్చే టీకాలు మరియు తదుపరి వ్యాక్సినేషన్ వివరాలను సకాలంలో ఖ-ఔ×చీ పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా టీకాల కవరేజ్‌ను సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చని తెలిపారు. ప్రతిరోజూ జరిగే డెలివరీలు, వ్యాక్సినేషన్ సేవలను అదే రోజు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని, ఎలాంటి పెండింగ్ ఎంట్రీలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

***: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి***

***చిన్న వడ్డేపల్లి చెరువు, పోతన-హంటర్ రోడ్ పనుల క్షేత్రస్థాయి పరిశీలన***

***వర్షాకాలం లోపే పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం***



హనుమకొండ/వరంగల్, జూన్ 06(వుదయం ప్రతినిధి) :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో సాగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పనుల్లో వేగం పెంచి, నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.
?13వ డివిజన్ దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద అమృత్ పథకం కింద జరుగుతున్న పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. చెరువు కట్ట (బండ్) విస్తరణ, బలోపేతం పనులను త్వరగా ముగించాలన్నారు. రాబోయే వినాయక నిమజ్జనాల నాటికి భక్తులకు రవాణా సౌకర్యంగా ఉండేలా, చెరువు పక్కన సీసీ రోడ్డు నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
?నగరంలోని పోతన సర్కిల్ నుంచి హంటర్ రోడ్ సర్కిల్ వరకు సుమారు 1.6 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. మణిద్వీపం గార్డెన్ వద్ద కల్వర్టులు, తాగునీటి పైప్‌లైన్ పనులు పూర్తయినందున, మిగిలిన డ్రైనేజీ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. రహదారి నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.
?ఈ పర్యటనలో పబ్లిక్ హెల్త్ ఈఈ సుచరణ్, బల్దియా ఈఈ సంతోష్ బాబు, ఆర్అండ్‌బీ ఈఈ రాజేందర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఈలు ముజమ్మిల్, దేవిక చౌహాన్, ఏఈలు హరి, రాజశేఖర్ తదితర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారులు



ఖానాపురం, జూన్ 6 (వుదయం ప్రతినిధి):ఇటీవలే స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ గుగులోతు రామ్మోహన్ ను ఉద్యమకారులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కందికట్ల జయ, మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు వీరమల్ల రాములు, ప్రధాన కార్యదర్శి గాదె రాజు, ఉద్యమకారులు కుంచారపు వెంకట్ రెడ్డి, కొత్త వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మండలంలో ఘనంగా గ్రామసభలు

చిట్యాల, జూన్ 06 (వుదయం ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం పరిధిలోని ఏడు గ్రామాలలో శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభలలో చిట్యాల మండల పోలీస్ బృందం చురుగ్గా పాల్గొని, ప్రజలకు వివిధ సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.

?మండలంలోని నవాబుపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమానికి చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ మల్లేష్, శ్రీ సబ్ ఇన్స్పెక్టర్ పోచంపల్లి సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఐ గ్రామ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ గ్రామాల పరిధిలో నేరాల నియంత్రణకు, భద్రతా పర్యవేక్షణకు సిసి కెమెరాల ఏర్పాటు ఎంతో ఆవశ్యకమని చెప్పారు. ప్రతి గ్రామం సిసి కెమెరాల నిఘా నీడలోకి రావడం ద్వారా శాంతిభద్రతలను పటిష్టంగా కాపాడుకోవచ్చని ఆయన సూచించారు.?అదేవిధంగా సమాజానికి పెను ముప్పుగా మారిన డ్రగ్స్, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం, రవాణాపై యువత, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల రొంపిలో దిగి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మరియు గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొని పరిపాలనాపరమైన, అభివృద్ధి అంశాలపై చర్చించారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు.**



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 6, 2026:

రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్షహొహొనిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండాహొహొచేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని, ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై జూన్ 21న సీకేఎం గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకి 480 అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, ఏర్పాట్లను సంబంధిత శాఖ ల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో వరంగల్ సుమ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత పోలీసుల ప్రధాన లక్ష్యం

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



ధర్మసాగర్, జూన్ 06(వుదయం ప్రతినిధి) : మహిళ భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రెవిన్యూ మరియు పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ధర్మసాగర్ మండలం పెండ్యాల గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామస్తులను ఉదేశ్యస్తూ వరంగల్ సీపీ ముందుగా మహిళ భద్రత గురించి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిపోవాలని, ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని. మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి పోవాలని, మహిళలు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆత్మ విశ్వాసం అవసరమని, మహిళల భద్రతకై షీ టీం విభాగం పనిచేస్తుందని. ఎవరైనా వేధింపులకు పాల్పడితే మౌనం వీడి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మహిళలు తమ. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, పిల్లల అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకమని సీపీ చెప్పారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు బాధ్యాయుతంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించగలమని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు, స్థానిక సర్పంచ్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి వార్డు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలి

**కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్.**



పరకాల జూన్ 6 (వుదయం ప్రతినిధి): పరకాల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 08-06-2026 సోమవారం ఉదయం 10:30 గంటలకు పరకాల మున్సిపాలిటీ 10వ వార్డులోని మాదారం కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో వార్డు సభ నిర్వహించనున్నట్లు 10వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ తెలిపారు. ఈ సమావేశానికి వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపడతారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, వికలాంగుల పెన్షన్, ఒంటరి మహిళల పెన్షన్, బీడీ కార్మికుల పెన్షన్ తదితర సంక్షేమ పథకాల కోసం నూతన దరఖాస్తులు సమర్పించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా విద్యుత్, భూ సమస్యలు మరియు ఇతర ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతిపత్రాలను కూడా ఈ సమావేశంలో అధికారులకు అందజేయవచ్చని చెప్పారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ కోరారు.

# రింగ్‌రోడ్డు పూర్తి చేశానని చెప్పుకోవడానికి ఎమ్మెల్యేకు జ్ఞానం ఉండాలే

**ఎమ్మెల్యే తండ్రి సంకల్పమేంటో ఏం పనులు చేశావో సమాజానికి చెప్పాలే**
**ఆస్పత్రిని పట్టించుకోవు అడవి బిడ్డల కష్టాలు చూడవా**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





మహాముత్తారం జూన్ 06(వుదయం ప్రతినిధి) మహాముత్తారం మండలం సింగంపల్లి గ్రామంలోనీ బ్రిడ్జి అప్రోచ్ వాల్‌కు తట్టెడు మట్టి పోయించలేని మంథని ఎమ్మెల్యే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు.శనివారం మండలం సింగంపల్లి బ్రిడ్జిని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నప్పుడు బ్రిడ్జి మంజూరైతే దానిని కట్టలేకపోయాడని, కాంట్రాక్టర్ మధ్యలోనే వెళ్లపోయిండని, శిలా ఫలకం కూడా ఇక్కడే ఉందని గుర్తు చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పంకెన వయా మోదేడు సింగంపల్లి రోడ్డుకు రూ. 25కోట్లు పైచిలుకు నిధులు తీసుకువచ్చి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయగా అటు ఇటు అప్రోచ్ వాల్ నిర్మాణ పనులు మిగిలిపోయాయని, ఆ పనులను మూడు ఏండ్లకు దగ్గరకు వచ్చిన ఈ పనులు పూర్తి చేయని పరిపాలన అని ఆయన ఎద్దేవా చేశారు. మంథని పట్టణంలోని ఆడబిడ్డల ఆస్పత్రిని సక్కగా చూడకుండా కనీసం వైద్యులను నియమించలేదని, ఇక్కడ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రవాణా సౌకర్యాలు చూడకుండా వారి స్థితిగతులు పట్టించుకోవడం లేదని, అందుకే ఎమ్మెల్యే కు ఈ ప్రాంత ప్రజల ఓటు సంబంధం తప్ప పేగుసంబంధం లేదని పదేపదే చెప్తున్నానని అన్నారు. సమస్యను చూపిస్తే పరిష్కరించడానికి ప్రయత్నం చేయకుండా వాళ్ల మనుషులతో తిట్టించే సమయాన్ని ఇలాంటి పనుల అభివృద్ధి చేయడానికి కేటాయించుమని చెప్తే ఇప్పటి వరకు మంథని ఎమ్మెల్యే కళ్లు తెరువడం లేదన్నారు. ఎన్నికలు వస్తే ఈ విధంగా ప్రజలను, సమస్యలను పట్టించుకోకుండా ఎప్పుడు తండ్రి ఆశయాలంటూ మాట్లాడుతుంటాడని అన్నారు. రింగ్‌రోడ్ పూర్తి చేయడం తండ్రి ఆశయమంటూ తానే చేశానంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని, రింగ్‌రోడ్ మంథని ఎమ్మెల్యే పూర్తి చేసి ఉంటే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ చేశారు. అసలు సింగంపల్లి, నీలంపల్లి, సర్వాయిపేట, పెద్దంపేట వద్ద బ్రిడ్జిలు ఎప్పుడు పూర్తి అయినవో చెప్తవా అని ప్రశ్నించారు. తండ్రి ఆశయాలంటూ చెప్తున్న మంథని ఎమ్మెల్యే మీ తండ్రి సంకల్పం ఏంటో ఏమేమి చేశావో ఇంకా ఏం చేస్తావో సమాజానికి జవాబు చెప్పాలన్నారు. పూర్తయిన భవనాలు, రోడ్ల వద్దకు వచ్చి నేనే పూర్తి చేశానని ఎవరైనా చెప్తారా అని, మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అని ముద్దాడినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. మూడు ఓట్లు ఉన్న మన కుటుంబం గెలువాలంటే మోసం తప్ప ఏమీ లేదని మీ అయ్య చెప్పిండా అని ప్రశ్నించారు. మీ నాన్న మూడుసార్లు నీవు ఐదుసార్లు మోసం చేసి గెలిచారు కదా అని అన్నారు. రింగ్ రోడ్డు పూర్తి చేశామని చెప్పటానికి జ్ఞానం ఉండాలని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో ఆనాడు ఫారెస్ట్ మినిష్టర్‌గా ఉన్న జోగు రామన్న నేతృత్వంలో పారెస్ట్ క్లియరెన్స్ తీసుకువచ్చి 65కిలోమీటర్లు పూర్తి చేశామన్నారు. పంకెన మోదేడు సింగంలపల్లి రింగ్‌రోడ్డు పూర్తి చేసి 11బ్రిడ్జిలను కట్టించామన్నారు. అప్రోచ్ వాల్‌కు తట్టెడు మట్టి పోయని సన్నాసి బ్రిడ్జిలు, రింగ్‌రోడ్ కట్టామని చెప్పడం సిగ్గు చేటు అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్సోళ్లకు సోయి ఉంటే ఆలోచన చేయాలన్నారు. తట్టెడు మట్టి పోయకుండా తమ్ముడికి దోచిపెడుతున్నాడని, తాను అందుబాటులో ఉండకపోతే తన జోకర్ తమ్ముడు చూసుకుంటాడని చెప్పాడని, మరి మీ తమ్ముడు ఏం చేస్తున్నాడని అన్నారు. ఇసుక మట్టి మాఫియాతో దోచుకుంటున్నారే తప్ప ఈ ప్రాంత ప్రజల కష్టాలు కన్నీళ్లు పట్టించుకోవడం లేదన్నారు. 80శాతం పైబడి ఉన్న మా వర్గాలను మూడు ఓట్లు ఉన్న కుటుంబం మోసం చేసి పాలిస్తోందని అన్నారు. నిత్యం ముఖ్యమంత్రి పక్కనే ఉంటున్న మంథని ఎమ్మెల్యే కనీసం అభివృద్ధి పనులు చేయకుండా కాలాన్ని వృదా చేస్తున్నాడని, మమ్మల్ని తిట్టించుడు కేసులు పెట్టించుడు మానుకోవాలని ఆయన హితవు పలికారు. వర్షాకాలం వస్తుందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు పడుతరనే విషయాన్ని మంథని ఎమ్మెల్యే గమనించాలన్నారు. ఈ మట్టిలో పుట్టి కన్నీళ్లు కష్టాలు తెలుసు కనుకనే అధికారంలో ఉన్నప్పుడు అన్నీ పనులు చేశామని, ప్రతిపక్షంలో మీ మెడలు వచ్చి పని చేయించే ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. తనపై ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని కేసులు పెట్టించి పోలీసులతో భయపెట్టించే ప్రయత్నం చేసినా పోరాటం ఆగదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# రైతులు అంతర్ పంటలు, పంట మార్పిడిపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా.

**అధిక రసాయన ఎరువులు వాడొద్దు. క్యాన్సర్ ముప్పును కొనితెచ్చుకోవద్దు.**
**ఆడపిల్లల విద్యను ప్రోత్సహించి సమాజాభివృద్ధికి తోడ్పడాలి.**



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 6.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపైనా దృష్టి సారించాలని సూచించారు. అవసరమైన పరిస్థితుల్లో వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన వరి వంగడాలను సాగు చేయాలని తెలిపారు. రైతులు కందులు, బంతిపూలు, కూరగాయలు వంటి అంతర్ పంటలను ప్రోత్సహించాలని, పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని సూచించారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా, బంతిపూల వంటి పంటల ద్వారా క్రిమికీటకాల ప్రభావాన్ని కూడా తగ్గించుకోవచ్చని చెప్పారు. అధిక రసాయనాలు కలిగిన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని, వాటి వల్ల ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతులు ఎక్కువగా అవలంబించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్, తడి చెత్త, పొడి చెత్త, బయో వేస్ట్, సానిటరీ వేస్ట్‌ను వేర్వేరుగా సేకరించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంత వరకు నిరోధించాలని పిలుపునిచ్చారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎలక్ట్రోల్ వాటర్ వంటి ద్రవాలను తీసుకోవడం అలవాటు చేసుకోవాలని, తగిన జాగ్రత్తలు పాటించి వడదెబ్బ బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి చదువుకు కుటుంబాలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. మహిళా సాధికారత, విద్యాభివృద్ధి ద్వారానే సమాజం పురోగమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్

జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, దుగ్గొండి తహసిల్దార్ సమ్మక్క, గ్రామ ప్రజలు సంబంధిత శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# నైన్ పాకలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట



చిట్యాల జూన్ 06(వుదయం ప్రతినిధి)

చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశంలో గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.ఊర్మిళ, తోపాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.తిరుపతయ్య బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి బడి ఈడు పిల్లలందరూ కూడా ప్రభుత్వ బడిలో నమోదు కావాలని తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు కొత్తగా విద్యార్థులకు 21 వస్తువులతో కూడినటువంటి కిట్టును బ్రేక్ ఫాస్ట్ కూడా ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తుందని తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలల యొక్క పనితీరును వసతులను తల్లిదండ్రులు అందరు కూడా పరిశీలించి సలహాలు సూచనలు ఇవ్వగలరని మీ పిల్లల భవిష్యత్తు కొరకు ఉపాధ్యాయులందరం కష్టపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డి రాములు, ఉపాధ్యాయులు కే.ప్రవీణ్ కుమార్,ప్రసాద్ సిఆర్పి తిరుపతి యువజన సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు

**- మీరు అభివృద్ధి చెయ్యరు చేసే వారిని అడ్డుకుంటారా**
**- గోపాల పూర్ ఊర చెరువు బాధితులు ఆవేదన**



సుబేదారి, జూన్ 06 (వుదయం విలేఖరి):

అభివృద్ధిని అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు అని గోపాల పూర్ ఊరచెరువు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడి వరదలు వచ్చి కోట్లాది రూపాయలు ఆస్తి నష్టం జరిగితే అనేకసార్లు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని తమ బాధలు చూసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు చొరవ తీసుకొని ఊరచెరువు పూడికతీతతో పాటు రిటర్నింగ్ వాల్ నిర్మించేందుకు కృషి చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమాధుల పేరుతో ఆ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీవితాలతో రాజకీయాలు చేయడం తగదని గోపాల్ పూర్ ఊర చెరువు అభివృద్ధిపై వారికి చిత్తశుద్ధి ఉంటే రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి సహకరించి తమ చిత్తశుద్ధిని చాటుపోవాలన్నారు. సమాధులకు తాము వ్యతిరేకం కాదని తమలో తామకె విభేదాలు సృష్టించే ప్రయత్నం చేయొద్దని అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిని అడ్డుకోవడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివేక్ నగర్ కాలనీ అధ్యక్షుడు మర్రి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మీసాల రమేష్, సామాజిక కార్యకర్త తుపాకుల దశరథం, కోశాధికారి వినోద రావు, అమరావతినగర్ అధ్యక్షుడు భీమగాని యాదగిరి గౌడ్, నాయకులు రవీందర్ రావు, బోప్ప శివ శంకర్ , నల్లని శ్రీనివాస్, బత్తుల సుదర్శన్ గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, రమణారెడ్డి, దేవేందర్ రెడ్డి, జితేందర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల హక్కులకు భంగం కలిగించొద్దు

**గ్రామ పంచాయతీ ఫోరం అధ్యక్షుడు ఉప సర్పంచ్ బొడ్ల కార్తిక్.**




నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 6.

తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఫోరం అధ్యక్షుడు, ఉప సర్పంచ్ బొడ్ల కార్తీక్ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఆరు మండలాల ఉప సర్పంచులతో కలిసి నిర్వహించిన సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ ఉప సర్పంచుల చెక్ పవర్‌ను రద్దు చేసి సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులకు అప్పగిస్తున్నారనే ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. 2018 నుంచి అమలులో ఉన్న సర్పంచ్--ఉప సర్పంచ్ ఉమ్మడి చెక్ పవర్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉప సర్పంచులు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులని, గ్రామపంచాయతీ తీర్మానాల్లో వారి సంతకాలకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. వార్డు సభ్యులకు నెలకు రూ.3,000, ఉప సర్పంచులకు రూ.5,000 గౌరవ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసే శిలాఫలకాలపై సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పేర్లు తప్పనిసరిగా ఉండాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే అసెంబ్లీ ముట్టడికీ వెనుకాడబోమని హెచ్చరించారు. ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దుపై వస్తున్న వార్తలపై పంచాయతీరాజ్ మంత్రి సీతక్క వెంటనే స్పష్టత ఇవ్వాలని ఉప సర్పంచులు డిమాండ్ చేశారు.

# ఎల్కేశ్వర్ క్వారీలో అక్రమ వసూళ్లు

### సోషల్ మీడియాలో వీడియో వైరల్
### అక్రమ వసూళ్లపై ప్రశ్నించిన డ్రైవర్లు

మహాదేవపూర్ జూన్ 06(వుదయం ప్రతినిధి) జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం క్వారీలో నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతుండడంతో క్వారీ సిబ్బందిని డ్రైవర్లు నిలదీసిన వీడియో సోషల్ మీడియాలో శనివారం వైరల్ గా మారింది నిబంధనలకు విరుద్ధంగా క్వారీల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నేపథ్యంలో అక్రమంగా వసూలు చేస్తున్న సిబ్బందిని లారీ డ్రైవర్లు నిలదీశారు. గతంలో క్వారీ నిర్వహించిన ఓ వ్యక్తి అక్రమంగా ఇసుక తరలించిన సందర్భాలను ఎన్నో ఉన్నాయని దానిని ఆసరాగా చేసుకున్న వ్యక్తి ప్రస్తుతం అదే క్వారీని నిర్వహిస్తూ రాత్రి వేళలో లోడింగ్ చేస్తూ అక్రమ వసూళ్ల చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని క్వారీ నిర్వహణకు సంబంధించిన లారీలనే లోడింగ్ చేసుకుంటూ మిగతా లారీలను సరైన సమయంలో లోడింగ్ చేయకుండా బ్బందులకు గురి చేస్తున్నారని లారీ డ్రైవర్లు సోషల్ మీడియా గా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో విషయాన్ని ముఖ్యమంత్రి వరకు తీసుకెళ్లాల్సి వస్తుందని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలో హెచ్చరించారు. ఈ విషయంపై వుదయం ప్రతినిధి టీజీఎండిసి పిఓ ను వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

# మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### -తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్




తొర్రూరు జూన్ 6 (వుదయం ప్రతినిధి):పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో తొర్రూరు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 4, 5, 6, 7, 8వ వార్డులలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పలు వార్డులలో ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధికి సంబంధించిన సూచనలను నేరుగా ప్రజల నుంచే స్వీకరించి వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించే లక్ష్యంతో ఈ సభ నిర్వహించినట్లు తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో నిధులు కేటాయించి అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, వార్డు కౌన్సిలర్లు చాపల బాపురెడ్డి, పెదరాని కళావతి సోమయ్య, పేర్ల జంపన్న, మాడుగుల భవాని లత, అల్లం శ్యామల, ఆరోగ్య, విద్యా, వైద్య శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఎంపెడు గ్రామం



భూపాలపల్లి జూన్ 06 (వుదయం ప్రతినిధి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామంలో "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సమావేశం గ్రామ సర్పంచ్ ఇసంపల్లి హారిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు విచ్చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను, సాధించిన ప్రగతిని సర్పంచ్ హారిక గారు వివరించారు.
మండల ఆర్ఐ సంతోష్ మాట్లాడుతూ.. గ్రామస్థుల రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ ప్రణాళిక ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామంలోని చెరువులు, కాలువల మరమ్మతులు మరియు సాగునీటి వసతుల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలను గ్రామస్థులకు వివరించారు.గ్రామ ప్రజల సహకారంతో అధికారుల సమన్వయంతో ఎంపేడు గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం.గ్రామ సర్పంచ్ హారిక, అన్నారు..ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ కార్యదర్శి సాయి చరణ్ ఉప సర్పంచ్ నేరెళ్ల తిరుపతి గౌడ్ వార్డు మెంబర్లు రావుల కిషోర్ రెడ్డి రాజుల రాజు కూర రమాదేవి బొల్లి పైడి కన్నూరి దివ్య దుగ్యాల సాయిలు.. అంగన్వాడి టీచర్లు ఆవల సునీత పొనగంటి హిమబిందు మహిళా గ్రూపు సీవో బండ నవత గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు మరియు యువత పాల్గొనడం జరిగింది.రెడ్డి రాజుల రాజు కూర రమాదేవి బొల్లి పైడి కన్నూరి దివ్య దుగ్యాల సాయిలు.. అంగన్వాడి టీచర్లు ఆవల సునీత పొనగంటి హిమబిందు మహిళా గ్రూపు సీవో బండ నవత గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు మరియు యువత పాల్గొనడం జరిగింది.

# ఫ్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో నే అమలు చెయ్యాలి




చర్ల జూన్ జూన్ 06 (వుదయం ప్రతినిధి) : సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చర్ల ప్రాజెక్టు కమీటీ ఆధ్వర్యంలో సిడిపిఓ, తహసీల్దార్, మండల విద్యాశాఖ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.
రాష్ట్ర కమిటీ సభ్యురాలు పాయం. రాధాకృష్ణ కుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ను ప్రైవేటీకరించే ఉద్దేశ్యంతో ఫ్రీ ప్రైమరీ విద్యను పాఠశాల విద్యలో కలపడం చాలా అన్యాయం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 4000 వేలకు పైగా అంగన్వాడీ కేంద్రాలను తీసివేయడానికే ఇటువంటి నిర్ణయం తీసుకుందని సిఐటియు నాయకులు విమర్శించారు . ఎన్నికల హామీ లో భాగంగా 18 వేల రూపాయల జీతంతో పాటు గ్రాట్యూటి చట్టాన్ని అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్సు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారించాలని లేని పక్షంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో జె. స్వరూప, సరిత, కమల మనోహరి, అనసూర్య, శాంతి, రాణి, రామానుజమ్మ, సుభద్ర, సత్యవతి, భానుమతి, రాణి తదితరులు పాల్గొన్నారు




# ప్రమాదవశాత్తుతో రెండు ఎకరాల గడ్డివాము దగ్ధం

### తక్షణమే స్పందించి మంటలను ఆర్పించే ప్రయత్నం చేసిన ఎస్ఐ

ఖానాపురం, జూన్ 6 (వుదయం ప్రతినిధి): మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని ప్రమాదవశాత్తుతో కూస ప్రభాకర్ అనే రైతు రెండు ఎకరాల గడ్డివాము దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. 100కు ఫోన్ రావడంతో విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్ఐ గుగులోతు రామ్మోహన్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆరిపే ప్రయత్నం చేసుకుంటూ ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయడంతో తక్షణమే ఫైర్ అధికారులు స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చి చుట్టుప్రక్కల ఇండ్లవారికి ప్రమాదం జరగకుండా నివారించినట్లు గ్రామస్తులు తెలుపుతూ, మంటలను లెక్కచేయకుండా స్థానిక ఎస్ఐ మండుతున్న గడ్డిలోకి వెళ్లి మంటను ఆర్పిపే ప్రయత్నం చేయడానికి గ్రామస్తులు ఎస్ఐకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మండుతున్న ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ రైతులు పంట పొలంలో హార్వెస్టర్ పూసిన పంట పొలం గడ్డిని కాలబెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు గ్రామస్తులకు ఎస్ఐ తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026 శిబిరం.

### ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటెల రాజేందర్, ఎంపీ రఘు నందన్ రావు.



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 6.వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026 శిక్షణా కార్యక్రమం శనివారం బోల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. తొలి రోజు నిర్వహించిన శిక్షణ శిబిరంలో మొత్తం ఏడు కాలాంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. శిబిర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం. రఘునందన్ రావు బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ సేవలో బీజేపీ పోరాటాలు, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పార్టీ పాత్ర, ప్రజా చైతన్య కార్యక్రమాలకు సంబంధించిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను సందర్శించారు. అలాగే చందుపట్ల జంగారెడ్డి సభా వేదిక ప్రాంగణాన్ని ప్రారంభించారు.జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన జరిగిన తొలి కాలాంశంలో రఘునందన్ రావు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ విధానాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన రెండో కాలాంశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటల రాజేందర్ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కార్యకర్తలకు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. రైతాంగ సంక్షేమం, నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీజేపీ ఎదుగుదలను చూసి కొన్ని రాజకీయ శక్తులు కుట్రపూరిత అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, కార్యకర్తలు అలాంటి ప్రచారాలను ప్రజాక్షేత్రంలోనే తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేరవేయాలని సూచించారు.తదుపరి శిక్షణా కాలాంశాల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవి, జిల్లా ఇన్‌చార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగాల సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జలగం రంజిత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, మంజులారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. శిక్షణా శిబిరం ద్వారా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై పోరాట విధానాలు, భవిష్యత్ కార్యాచరణ అంశాలపై కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

# బడిబాట కార్యక్రమంలో 10% లక్ష్యాన్ని మించి నమోదు పెంచాలి

### ఏఐ ఆధారిత విద్య, సమ్మిళిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి.
### వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద.



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 6. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచేందుకు నిర్వహిస్తున్న "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం – 2026–27" పై జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఐఏఎస్ శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల, డిగ్రీ కాలేజీలలో ఇంటర్మీడియట్ కాలేజీలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు దిశ నిర్దేశం చేసేందుకు విద్యా శాఖ అధికారులు ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల ప్రిన్సిపల్స్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వం నిర్దేశించిన 10 శాతం లక్ష్యాన్ని మించి నమోదు పెంపు లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాల స్థాయిలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, ఇంటింటి ప్రచారం, తల్లిదండ్రులతో సమావేశాలు, పాఠశాలల ప్రత్యేకతల ప్రచారం వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారంగా నిర్దేశించిన ప్రాథమిక పాఠశాలల్లో ప్రత్యేక దృష్టి సారించి నమోదు పెంపుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల పెంపు కోసం ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వనరులను సమర్థవంతంగా వినియోగించి, ప్రతి విద్యార్థికి వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. అలాగే సమ్మిళిత విద్య ( ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్) కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భవిత కేంద్రాలను (భవిత సెంటర్స్) బలోపేతం చేసి, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల (సి డబ్ల్యూ ఎస్ ఎన్) నమోదును పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటువంటి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలు, విద్యా సహాయాలు, ఎయిడ్స్ ఒ అప్లైన్సెస్ సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలు, ప్రత్యేక శిక్షణ, పునరావాస సేవల గురించి ప్రజలకు, తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సేవలను మరింత మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపులో వినూత్న పద్ధతులు అవలంబించి, విశేష ఫలితాలు సాధించిన కొందరు విద్యాధికారులకు ప్రభుత్వం విదేశీ పర్యటన అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, ప్రస్తుతం జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలలను గుర్తించి, బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు చేపట్టి వాటిని తిరిగి పునరుద్ధరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ కలిసి బడిబాట కార్యక్రమం లో కలిసి నిర్వహించాలని, ప్రభుత్వం పాఠశాలల్లో ఉత్తీర్ణత పొందిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో అడ్మిషన్స్ తీసుకునేలా తల్లిదండ్రులకు పిల్లలకు అవేర్నెస్ కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే విధంగా జూనియర్ కాలేజీ లలో ఉత్తీర్ణత పొందిన స్టూడెంట్స్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో అడ్మిషన్ తీసుకునేలా అవేర్నెస్ తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రైవేట్ కాలేజీల కు ధీటుగా మౌలిక సదుపాయాలతో పాటు టాయిలెట్స్ విద్యార్థులకు సరిపడినన్ని టాయిలెట్స్ ఉండేలా చూడాలని, వారు పేర్కొన్నారు. శానిటరి సోక్ ఫిట్ ఏర్పాట్లు చేయాలని, నాలుగు రకాల బీన్స్ ఏర్పాటు చేసి పిల్లలకు రానున్న వర్ష కాలంలోఫ్రైడే డ్రై డే ను నిర్వహించాలి, కమ్యూనికేబుక్ డెసిజెస్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ ఐఏఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ఏఎంఓ సుజన్ తేజ, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డా. కె. శ్రీనివాస్, డీఐఈఓ శ్రీధర్ సుమన్, డిగ్రీ కళాశాలల నోడల్ అధికారి డా. మల్లం నవీన్, మండల విద్యాధికారులు (ఎం ఈ ఓలు), స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల గోదామును తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



మహబూబాబాద్ జూన్ 6:వుదయం జిల్లా ప్రతినిధి కురవి రోడ్ కలెక్టరేట్ దగ్గరలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు), వివిప్యాట్‌లు భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శనివారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. గోదాములో పటిష్ట భద్రత నడుమ భద్రపరిచిన ఈవీఎంలు, వివిప్యాట్‌లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామగ్రి నిల్వ ఉంచిన గదులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతా వ్యవస్థలను సమీక్షించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల రక్షణలో బాల పంచాయితీలు ముఖ్య భూమిక



హసన్ పర్తి జూన్6 (వుదయం ప్రతినిధి): బాల పంచాయితీలు పిల్లల సంరక్షణతో పాటు పాఠశాల, గ్రామ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తాయని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత సూచించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ స్టేట్ విమెన్ సేఫ్టీ వింగ్ పోలీస్ డిపార్ట్మెంట్ సూచనల మేరకు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం బాల పంచాయతీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత ఈ సందర్భంగా సెంట్రింగ్ జోన్ డీసిపి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాల పంచాయతీ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వీటి ఉద్దేశము పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించి పిల్లల చేత వారి సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలు చూపించుటకు ప్రభుత్వము, ఎన్జీవో సంస్థలు కృషి చేస్తూ ముఖ్య ఉద్దేశ్యముతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
బాల పంచాయతీలో ఉన్న సభ్యులు వారి వారి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాల కొరకు కృషి చేస్తారని తెలిపారు. ప్రభుత్వము, ప్రభుత్వాధికారులు పిల్లలు గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించుటకు తగిన చొరవ చూపాలని తెలిపారు. భవిష్యత్తు కాలంలో గ్రామ అభివృద్ధిలో బాల పంచాయతీల పాత్ర ఎంతగానో ఉంటుందని తెలిపారు. పిల్లల సంరక్షణతో పాటు పాఠశాల గ్రామ అభివృద్ధిలో బాల పంచాయితీలు ముఖ్య భూమిక పోషిస్తాయని సూచించారు. ఈ సందర్భంగా బాల పంచాయతీకి ఎన్నికైన వారిని అభినందించడం జరిగింది. డీసీపీ చేతుల మీదుగా ఎన్నికైన పిల్లలందరు బ్యాడ్జీలు ధరించారు. ఈ సందర్భంగా బాల పంచాయతీ కార్యక్రమాలు నమోదు చేయడానికి ఏర్పాటు చేసిన రిజిస్టరు బుక్లెట్ ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్వచ్ఛంద సంస్థలు రానున్న రెండు సంవత్సరాలు కూడా పిల్లలకు తగిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ జన్ను క్రాంతి, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జాన్ నరసింహులు, సీఐ మహేందర్, ఎస్సై రవి, సి డబ్ల్యూ సి కమిటీ సభ్యులు దామోదర్, షీ టీమ్ ఎస్సై స్వాతి, ఎంఈఓ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్ఐ సుధాకర్, సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ రవి నాయక్, మన ఊరు మనబడి కోఆర్డినేటర్ దోమ కుమార్, పోలీస్ సిబ్బంది, భాగ్యలక్ష్మి, రామారావు, శ్రీనివాస్, ఇస్మాయిల్, కుమారస్వామి, వంశీ, ఎన్జీవో ప్రతినిధులు సుదర్శన్, జమున, జగన్. అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు డ్వాక్రా సంఘాల ప్రతినిధులు గ్రామ ప్రజలు తల్లిదండ్రులు హాజరైనారు.



## రుతుపవనాల ముందే వరి కొనుగోళ్లు పూర్తి చేయాలన్న సీఎస్

సూర్యాపేట, జూన్ 6(వుదయం ప్రతినిధి) మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణను తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం వరి కొనుగోళ్లు, జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మండల మహిళా సమాఖ్యకు ఇజ బస్సుల పంపిణీ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ బి. హరి సింగ్ హాజరయ్యారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన వడ్లను వెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలని, రెండు–మూడు రోజుల్లో ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని సీఎస్ సూచించారు. జూన్ 9న జరిగే ఇజ బస్సుల పంపిణీ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి మహిళా సంఘాల సభ్యులను సాయంత్రం 4 గంటలలోపు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు చేర్చాలన్నారు. మార్గమధ్యంలో భోజనం, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. చీజుజు పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. ఈ వీసీలో జడ్పీ సీఈఓ శిరీష, డీఆర్డీఓ సన్యాసయ్య, డీపీఓ యాదగిరి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైరస్ సోకిన వీధి కుక్కలకు అక్కినేని అమల భరోసా సూర్యాపేటలో ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభం



సూర్యాపేట జూన్: 06(వుదయం ప్రతినిధి)
సూర్యాపేట పట్టణంలో మెంజ్ వైరస్ సోకి చర్మవ్యాధులతో బాధపడుతున్న వీధి కుక్కలకు బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ ప్రత్యేక వైద్య చికిత్సలు ప్రారంభించింది. వీధి కుక్కల్లో చర్మవ్యాధులు పెరగడంతో ప్రజల్లో నెలకొన్న ఆందోళనపై స్పందించిన బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమలగారు, బాధిత కుక్కలకు వెంటనే చికిత్స అందించాలని ఆదేశించారు. బ్లూ క్రాస్ షెల్టర్ డైరెక్టర్, సీఎఫ్ఓ ఎన్.ఎస్.కె. కుమారి పర్యవేక్షణలో ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. పట్టణంలో ఇప్పటివరకు 194 కుక్కలకు వైరస్ సోకినట్లు గుర్తించారు. వాటి చికిత్స కోసం సుమారు రూ. 1.80 లక్షల విలువైన ఇంజెక్షన్లు, టీకాలు, మందులను అక్కినేని అమల గారు హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు పంపించారు. జిల్లా బ్లూ క్రాస్ వాలంటీర్, కాంగ్రెస్ నాయకుడు నరేందర్ నాయుడు గురువారం ఈ మందులను జిల్లా కేంద్రానికి తీసుకువచ్చారు. హైదరాబాద్‌కు చెందిన బ్లూ క్రాస్ వాలంటీర్లు లాలు, నరేష్ ప్రత్యేక వైద్య బృందంతో కలిసి సూర్యాపేటకు చేరుకున్నారు. శనివారం నుంచి పట్టణంలోని 48 వార్డుల్లో వైరస్ సోకిన కుక్కలను గుర్తించి దశలవారీగా చికిత్సలు అందించనున్నారు. ఇటీవల బ్లూ క్రాస్ బృందం ప్రత్యేక వల సహాయంతో చర్మవ్యాధులతో బాధపడుతున్న కుక్కలను పట్టుకుని రక్త నమూనాలు సేకరించింది. ఆ ఫలితాల ఆధారంగా తదుపరి చికిత్స కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. వీధి కుక్కలను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, జంతు జన నియంత్రణ కార్యక్రమాలు, రేబిస్ నిరోధక టీకాలు, వైద్య చికిత్సల ద్వారానే సమస్యను నియంత్రించవచ్చని బ్లూ క్రాస్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, కమిషనర్ సి. హెచ్. హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, వార్డు కౌన్సిలర్ కోడి శిరీష శివ, కాంగ్రెస్ నేతలు గుంటి సైదులు, అక్కినపల్లి జానయ్య, యాట వెంకన్న, పొలాగాని కృష్ణ తదితరులు సహకరిస్తున్నారు.

## నిట్ విద్యార్థుల నిరసనకు కాంగ్రెస్ సంఘీభావం.



మధిర,జూన్ 6, వుదయం ప్రతినిధి: నిట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యార్థుల భవిష్యత్తును అయోమయంలోకి నెట్టివేసిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్. నాగేశ్వరరావు విమర్శించారు. పట్టణంలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిట్ విద్యార్థుల నిరసన కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించిన ఆయన విద్యార్థుల డిమాండ్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో అత్యున్నత విద్యాసంస్థలుగా పేరొందిన నిట్‌లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతోచెలగాటమాడుతున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని పేర్కొన్నారు. మరో రెండు రోజుల పాటు విద్యార్థులతో కలిసి సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని, విద్యార్థుల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిలారి శ్రీలత, బట్ట సాయి గణేష్, కొత్త పవన్, పుష్పరాజు, బొడ్డు సురేష్ , కిలారి శ్రీలత, నర్పనేని అఖిల్, గద్దల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన

## ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జూన్: 06(వుదయం ప్రతినిధి)ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చివేంల మండలం గుంజులూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6వ తేదీ నుండి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయబడుతోందని తెలిపారు. గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేసే సమర్థవంతమైన వేదికలని అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు .

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు.

గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రతి కుటుంబం అలవరుచుకోవాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, రైతులు, గ్రామస్థులు పంట పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి, గ్రామంలోని విద్యుత్ అదనపు లైన్లు , అంతర్గత రహదారుల నిర్మాణం, త్రాగునీరు ఏర్పాటు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఓ శిరీష, డిపిఓ యాదగిరి, డిఐఇఓ సులోచన రాణీ, తహసీల్దార్ చంద్ర శేఖర్, ఎంపీడీవో సంతోష్ సర్పంచ్ సైదులు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ అరుణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐజేయూ నాయకులు

### ప్రజా సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు–మీడియా సమన్వయం అవసరం : డీఎస్పీ అరుణ్ కుమార్



భద్రాచలం, 6/6/26, వుదయం ప్రతినిధిఇటీవల భద్రాచలం సబ్ డివిజన్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అరుణ్ కుమార్‌ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) జిల్లా నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం (వార్త), జిల్లా ప్రధాన కార్యదర్శి జునుమాల రమేష్ (సాక్షి)ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పాత్రికేయులు డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం వంటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ప్రాంతంలో బాధ్యతలు స్వీకరించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలంటే మీడియా సహకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు. సమాజంలో చోటుచేసుకునే సమస్యలను, ప్రజల ఇబ్బందులను, నేరాలకు సంబంధించిన అంశాలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని డీఎస్పీ పేర్కొన్నారు. ప్రజల నుండి అందుతున్న సమాచారం, పాత్రికేయులు అందించే విశ్వసనీయ వివరాలు నేరాల నియంత్రణలో పోలీసు శాఖకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పోలీసు శాఖ చేపట్టే కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, అవగాహన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా వంతు పాత్ర అమూల్యమని కొనియాడారు. ప్రస్తుతం సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, మహిళలపై వేధింపులు, రోడ్డు ప్రమాదాలు వంటి సామాజిక సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖతో పాటు మీడియా సంస్థలు కూడా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టించే కార్యకలాపాలపై అప్రమత్తం చేయడంలో పాత్రికేయులు ముందుండాలని సూచించారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఫిర్యాదును సున్నితంగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించే దిశగా పోలీసు శాఖ పనిచేస్తోందని డీఎస్పీ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా పోలీసు సేవలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పోలీసు స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

టీయూడబ్ల్యూజే--ఐజేయూ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక చైతన్యం, ప్రభుత్వ పథకాల ప్రచారం, ప్రజల హక్కుల పరిరక్షణ వంటి అంశాల్లో పాత్రికేయులు నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజంతో ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడం తమ కర్తవ్యమని తెలిపారు. పోలీసు శాఖ చేపట్టే మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజల సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. భద్రాచలం ప్రాంతం గిరిజన, గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమ్మేళనంగా ఉండటంతో ఇక్కడి సమస్యలు కూడా విభిన్నంగా ఉంటాయని నాయకులు వివరించారు.

అలాంటి పరిస్థితుల్లో ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి పోలీసు శాఖ, మీడియా పరస్పర సహకారంతో పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి జర్నలిస్టుల సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. సమాజ హితం కోసం పనిచేసే పోలీసు శాఖ మరియు మీడియా ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని, ప్రజలకు న్యాయం జరిగేలా, శాంతియుత వాతావరణం నెలకొనేలా పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని సమావేశంలో పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. భద్రాచలం ప్రాంత అభివృద్ధి, ప్రజా భద్రత, సామాజిక చైతన్యం కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి సానుకూల సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నేషనల్ సభ్యులు బి.వి. రమణారెడ్డి (విజయ క్రాంతి), క్రాంతి శ్రీనివాస్ (ఆంధ్రప్రభ), సత్యానంద్ (ప్రజాపక్షం), గిరి ప్రసాద్ (సౌత్ ఇండియా టైమ్స్), రంజిత్ కుమార్ (ప్రజా జ్యోతి), దిలీప్ కుమార్ (సీనియర్ జర్నలిస్ట్), రాజా కిరణ్ (ఆంధ్రప్రభ), శ్రీశ్రీ (వార్త), మదార్ (విశాలాంధ్ర), లక్ష్మీనరసింహారావు (వార్త)తో పాటు పలువురు సీనియర్ మరియు యువ పాత్రికేయులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం డీఎస్పీ అరుణ్ కుమార్‌తో పాత్రికేయులు కొంతసేపు వివిధ అంశాలపై చర్చించగా, పరస్పర సహకారంతో ప్రజా సేవలో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. ఈ మర్యాదపూర్వక భేటీ పోలీసు–మీడియా సంబంధాలను మరింత బలోపేతం చేసేలా సాగింది.

## అంబరుపేటలో వైకుంఠ ధామానికి 50 లక్షలు మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్క.





మధిర జూన్ 6, వుదయం ప్రతినిధి: మధిర మండలంలోని అంబరుపేట గ్రామ స్మశాన వాటికలో వైకుంఠ ధామం నిర్మాణానికి రూ. 50 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు మంజూరు చేయించడం ద్వారా ప్రాంత అభివృద్ధికి భట్టి విక్రమార్క విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొంటూ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనెడిక్ట్ ఇస్రాయిల్ పాల్, 3వ వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజు, జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్, జిల్లా నాయకులు మిరియాల రమణ గుప్తా, కౌన్సిలర్ రమణ నాయక్, కాంగ్రెస్ నాయకుడు దోర్నాల రవి, కర్నాటి శ్రీను, నాగబోయిన రామారావు, పోతినేని కృష్ణ , ఇంటి చంద్రమౌళి, బత్తినేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా హైదరాబాద్ హైటెక్స్ లో త్రేడ్ పోచంపల్లి ఎగ్జిబిషన్ ని సందర్శించిన భారీ నీటి పారుదల మరియు సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## రైతుల పాలిట దేవుడైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క:మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత.



మధిర, జూన్ 6, వుదయం ప్రతినిధి: ఇల్లందులపాడు నుంచి మహాదేవపురం వరకు రైతుల కోసం బిటి రోడ్డు వేస్తానన్న మాట నిలుపుకొని ఈ ప్రాంత రైతాంగానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దేవుడయ్యాడని మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర గ్రామీణ ప్రాంతాలను, మండల కేంద్రాలను అనుసంధానిస్తూ నాణ్యమైన బీటీ రోడ్ల నిర్మాణానికి మరియు రహదారుల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసిన సందర్భంగా, మధిర మున్సిపాలిటీలో ఇల్లెందులపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక పాత్ర పోషిస్తున్నారు అని అన్నారు. ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మరియు రాష్ట్ర ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో భట్టి విక్రమార్కకు తిరుగేలేదని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇల్లెందులపాడు నుంచి మహాదేవపురం వరకు సరైన రోడ్డు మార్గం లేక రైతులు పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికల సమయంలో రైతులు బీటీ రోడ్డు కావాలని భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఆనాడు రైతులు ఆవేదనను విన్న భట్టి విక్రమార్క నేడు 30 కోట్ల రూపాయలతో నాణ్యమైన బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఈ ప్రాంత రైతాంగానికి దేవుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చావా వేణు, మాజీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా, పులిబండ్లచిట్టిబాబు, ఇల్లెందులపాడు, మహాదేవపురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు దేవాలయ భూములు కౌలు హక్కు వేలం



సత్తుపల్లి జూన్ 6 ( వుదయం ప్రతినిధి )ఖమ్మం జిల్లా, వేంసూర్ మండలం ,కందుకూరు గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వారి హక్కు భుక్తం లో గల 352 ఎకరాలు 26 ప్లాటులుగా ఉన్న భూమి నీ ది 11.06.2026 గురువారం ఉదయం 11.00 గంటల నుంచి దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులు సమక్షంలో కౌలు హక్కు వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ పీవీ రమణ ఒక ప్రకటనలో తెలిపారు పాట లో పాల్గొనే వారు ఇరవై ఐదు వేల రూపాయలు ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

# 21న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ కావటి సతీష్**




మంథని, జూన్ 6 (వుదయం ప్రతినిధి): హైదరాబాద్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ కావటి సతీష్ పిలుపునిచ్చారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం సమగ్ర న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ ఉద్యమకారుల సమస్యలను పరిశీలించి త్వరితగతిన సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారికి తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా చర్యలు చేపట్టాలని అన్నారు.త్వరలో మంథని మండల ఉద్యమకారుల కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించిన ఆయన, పార్టీలకు అతీతంగా నిజమైన ఉద్యమకారులు సంఘంలో చేరి ఉద్యమకారుల హక్కుల సాధనకు సహకరించాలని కోరారు. నకిలీ ఉద్యమకారులను గుర్తించి తొలగించేందుకు సంఘం కట్టుబడి ఉందని, అసలైన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా అన్ని విధాలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గృహ నిర్మాణ సౌకర్యం కల్పించడంతో పాటు, ఇతర ఉద్యమ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలోనూ ప్రత్యేక పింఛన్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమ సమయంలో నమోదైన పోలీసు కేసుల కారణంగా ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఉద్యమ నాయకుడు తోకల మల్లేష్ మాట్లాడుతూ, నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి భూములు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణ సదుపాయాలు కల్పించడం ద్వారా వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం కేకే కమిటీని నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఉద్యమకారులు చిదురాల మధుకర్ రెడ్డి, ముస్కే ఈశ్వరమ్మ, మిరాల రాంరెడ్డి, అక్కపాక సంపత్, ఆకుల అరుణ్, కొరవేన కుమార్, కట్టెకోళ్ల విజయ్, గద్దం మనోజ్, కొత్తకొండ నాగరాజు, రాసకొండ రవీందర్, మంతెన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడికి సన్మానం




మంథని, జూన్ 6 :(వుదయం ప్రతినిధి ) మంథని కి చెందిన ప్రముఖ గాయకుడిగా పేరుగాంచిన ఏట రవిని తెలంగాణ భాష సాంస్కృత శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి కళాకారులను ఘనంగా సన్మానం చేశారు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఏవో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంథని పట్టణానికి చెందిన తెలంగాణ కళాకారులు ఏట రవిని ఘనంగా సన్మానిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దుబాసి శ్రీనివాస్, చిలుక సమన్న, మమత, మామిడి విష్ణు, అంజలి, మహేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో మంత్రి గడ్డం వివేక్ పెళ్లిరోజు వేడుకలు

మంథని, జూన్ 6:వుదయం ప్రతినిధిరాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ దాంపత్య వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాల పోచ మల్లయ్య, మంథని డివిజన్ అధ్యక్షుడు ఎడ్ల కిష్టయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాగళ్ల శంకర్, దాసరి రాజేశం, దార మధు, దాసరి ధర్మేందర్, లింగం శంకర్, బేర ధర్మేందర్, జంజర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో షర్మిల



కరీంనగర్ జూన్ 06 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన షర్మిల శనివారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షర్మిల జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కాగా, షర్మిల శనివారం కరీంనగర్ ఆర్డీవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి అన్నదాన సేవకు రూ.50 వేల విరాళం

**భక్తి చాటుకున్న ఆర్.వి. వీరభద్రరావు -- దాతకు దేవస్థానం కృతజ్ఞతలు**




భద్రాచలం, 6/6/26, వుదయం ప్రతినిధిదక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు విశేషంగా సహకరిస్తున్నారు. భగవంతుని సేవలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో పలువురు దాతలు ఉదారంగా విరాళాలు అందిస్తూ దేవస్థానం చేపడుతున్న సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలం రాజవీధికి చెందిన ప్రముఖ భక్తుడు శ్రీ ఆర్.వి. వీరభద్రరావు స్వామివారి నిత్య అన్నదాన కార్యక్రమం కోసం రూ.50,000లను విరాళంగా అందజేసి తన భక్తి, దాతృత్వాన్ని చాటుకున్నారు.భక్తుల సహకారంతో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసే వేలాది మంది భక్తులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించడం జరుగుతోంది. స్వామివారి దర్శనానికి వచ్చే యాత్రికులకు ఆధ్యాత్మిక తృప్తితో పాటు అన్నదానం ద్వారా సేవలందించడం దేవస్థానం ప్రధాన లక్ష్యంగా కొనసాగిస్తోంది. ఈ కార్యక్రమానికి అందుతున్న విరాళాలు నిర్వహణకు ఎంతో తోడ్పడుతున్నాయని అధికారులు తెలిపారు.శ్రీ ఆర్.వి. వీరభద్రరావు అందించిన విరాళాన్ని దేవస్థానం అధికారులు స్వీకరించి ప్రత్యేకంగా అభినందించారు. భక్తుల సహకారంతో దేవస్థానంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సమాజంలో దాతృత్వ భావన పెంపొందించడంలో ఇలాంటి విరాళాలు ఆదర్శంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

భారతీయ సంస్కృతిలో అన్నదానానికి అత్యున్నత స్థానం ఉందని, "అన్నదానం మహాదానం" అనే సూక్తికి అనుగుణంగా భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం ఆనందదాయకమని దేవస్థాన వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా శ్రీ సీతారామచంద్రస్వామివారి సన్నిధిలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఎంతో పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తుంటారు. భద్రాచలం క్షేత్రానికి ప్రతిరోజూ రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో యాత్రికులకు నాణ్యమైన భోజన సౌకర్యం కల్పించేందుకు దేవస్థానం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ కార్యక్రమాలకు దాతలు అందించే ఆర్థిక సహకారం కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు వెల్లడించారు.

ఈ సందర్భంగా దేవస్థానం తరపున శ్రీ ఆర్.వి. వీరభద్రరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, శ్రీ సీతారామచంద్రస్వామివారి దివ్య అనుగ్రహం ఆయన కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా భక్తులు ఇలాగే సేవా కార్యక్రమాలకు సహకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం అధికారులు కోరారు.భక్తుల విరాళాలతో కొనసాగుతున్న అన్నదాన సేవ ద్వారా వేలాది మంది యాత్రికులకు ఉపయుక్తమైన సేవలు అందుతుండగా, భద్రాచలం క్షేత్రంలో దాతృత్వం, భక్తి, సేవాభావం మరింత బలపడుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామివారి సేవలో భాగస్వాములు కావాలనే తపనతో ముందుకు వస్తున్న దాతల సహకారం దేవస్థాన అభివృద్ధికి, సేవా కార్యక్రమాల విస్తరణకు విశేషంగా దోహదపడుతోంది.

# డాక్టర్ కోడి శ్రీనివాసులు సహకారంతో.. నేడు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపు

చండూరు, జూన్ 6 (ఉదయం):చండూరు మున్సిపాలిటీ లో గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు సహకారంతో ఆదివారం రోజు స్టార్ హాస్పిటల్స్ హైదరాబాదు వారిచే చండూరు వాస్తవ్యులు డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు, డాక్టర్ శిరీష బ్రెస్ట్ శస్త్ర శిక్షిస్తా నిపుణులు గార్లచే ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం నందు సాధారణ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్, తల, మెడ క్యాన్సర్ లాంటి వాటిని స్క్రీనింగ్ ఇట్టి క్యాన్సర్ పరీక్షలకు విరామయి స్కాన్, పాప్ సమీర్ టెస్ట్, వి ఐ లాంటి టెస్టులు అవసరమైన వారికి ఉచితంగా అందించబడతాయి. ఈ క్యాంపు నందు సిగరెట్, బీడీ అలవాటు




ఉన్నవారికి, పాన్, గుట్కా, జర్దా, వక్కలు నమిలే వారికి, కుటుంబంలో క్యాన్సర్ హిస్టరీ ఉన్నవారు, రక్తహీనత కలిగిన వారు, మలంలో రక్తము లేదా రక్త చారికలు వచ్చేవారు, అధిక మలబద్ధకం ఉన్నవారు, ఆకలి మందగించడం, బరువు తగ్గేయడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడేవారు, రెగ్యులర్గా ఆల్కహాల్ తీసుకునేవారు, మూత్రంలో రక్తం పడేవారు, అధిక తలనొప్పి, వాంతులు, చూపు మందగించడం మొదలైన లక్షణాలు ఉన్నవారు ఈ క్యాంపు నందు డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరి వెంట కర్నాటి శ్రీనివాసులు, చిలుకూరి అశోక్ లు ఉన్నారు.

# ఆస్తి నేరాల నివారణపై ప్రజలకు అవగాహన : వసుంధర యాదవ్ ఏసీపి కల్లూరు



నత్తుపల్లి జూన్ 6(వుదయం ప్రతినిధి)ఇటీవల కాలంలో గృహ చోరీలు, రాత్రివేళ దొంగతనాలు మరియు ఇతర ఆస్తి సంబంధిత నేరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కల్లూరు వసుంధర యాదవ్ ఏసీపి కల్లూరు డివిజన్ ప్రజలకు కొన్ని ముఖ్యమైన సూచనలు జారీ చేశారు.ప్రతి పౌరుడు తమ ఇల్లు, కుటుంబం మరియు విలువైన ఆస్తుల రక్షణ కోసం క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.భద్రత కోసం జాగ్రత్తలు తీసుకోవాలని. అవి ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మరియు రాత్రి నిద్రించే ముందు తలుపులు, కిటికీలు సక్రమంగా తాళం వేసి ఉన్నాయో నిర్ధారించుకోవాలని, ఇంట్లో అధిక మొత్తంలో నగదు, బంగారం మరియు ఇతర విలువైన వస్తువులు నిల్వ ఉంచకుండా బ్యాంకు లాకర్లను వినియోగించాలని,ఇంటి పరిసరాల్లో తగిన వెలుతురు ఉండేలా చూడాలని. బలమైన తాళాలు, సెక్యూరిటీ డోర్లు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని . అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని .ఇళ్లు, వ్యాపార సంస్థలు మరియు ఇతర ముఖ్య ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో పొరుగువారికి లేదా బంధువులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఆస్తి నేరాల నివారణ మరియు గుర్తింపును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ క్రింది చర్యలను చేపడుతోందని,రాత్రి వేళల్లో ప్రత్యేక నైట్ పెట్రోలింగ్ గ్రామాలు, కాలనీలు మరియు ప్రధాన రహదారులపై మొబైల్ పెట్రోలింగ్.నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా.

సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ మరియు సాంకేతిక ఆధారాల సేకరణ. నేర ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు.ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుందని. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కార్యకలాపాల గురించి వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా డయల్-100 కు సమాచారం అందించాలని,మీ అప్రమత్తతే మీ ఆస్తికి రక్షణ కవచమన్నారు.

# సూర్యాపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా యాద కిరణ్ కుమార్ ప్రమాణ స్వీకారం




సూర్యాపేట జూన్: 06(వుదయం ప్రతినిధి) సూర్యాపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా యాద కిరణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని బాలాజీ గ్రాండ్ బంకెట్ హాలులో ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాద కిరణ్ కుమార్ మాట్లాడుతూ సంస్థ మార్గదర్శకాలను అమలు పరుస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకృషిచేస్తానని, సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నడిపిస్తానని పేర్కొన్నారు . తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ మధన్ మోహన్ రెపాల, కీనోట్ స్పీకర్ తీగల మోహన్ రావ్, వీడిజి -1 కోడె సతీష్ కుమార్, వీడిజి-2 గుడిపుడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి చీకూరి కృష్ణ, కోశాధికారి మిర్యాల వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ సభ్యులు కొండా సంతోష్, త్రివేణి హరి,రాచర్ల కమలాకర్ ,తోట శ్యాంప్రసాద్, హనుమత రావు,బడుగుల శ్రీనివాసు,తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల్లో గంజాయి రహితంగా మార్చాలి

**జిల్లా ఎస్పీ శబరిష్**




గంగారం జూన్6(వుదయం): గంగారం మండలం లోని జిల్లా పోలీసు అధికారి సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ శబరిష్ నాయకత్వంలో జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. గంజాయి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు మరియు చట్టపరమైన చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తోంది ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయి వినియోగంపై అనుమానం ఉన్న వ్యక్తులకు ప్రత్యేక నిర్ధారణ పరీక్షల కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారికి డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా కౌన్సిలింగ్ అందించి, మత్తు పదార్థాల బానిసత్వం నుండి బయటపడేందుకు అవసరమైన సహాయం మరియు మార్గదర్శకత్వం కల్పించబడుతోంది, కౌన్సిలింగ్ అనంతరం కూడా తమ ప్రవర్తన లో మార్పు తీసుకురాకుండా గంజాయి వినియోగాన్ని కొనసాగించే వ్యక్తులపై చట్టపరమైన, శాఖపరమైన కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోబడతాయి. అదే విధంగా, వ్యక్తిగత లేదా ఇతర కారణాల వల్ల గంజాయి అలవాటుకు బానిసలైన వారు స్వచ్ఛందంగా పోలీసు శాఖను సంప్రదించినట్లయితే, వారికి తగిన కౌన్సిలింగ్, వైద్య సహాయం మరియు సరైన మార్గనిర్దేశం సూచించి ఆ అలవాటు నుండి దూరం చేయడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుంది గంజాయి విక్రయం, రవాణా, నిల్వ లేదా వినియోగానికి సంబంధించిన ఏదైనా సమాచారం ప్రజలకు తెలిసినట్లయితే, వారు టోల్ ఫ్రీ నంబర్ 87126 56999 కు సమాచారం అందించవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. ఉపయోగకరమైన సమాచారం అందించిన వారికి నగదు బహుమతి అందజేయబడుతుంది.

## తాండ్ర సత్యనారాయణకు సీనియర్ సిటిజన్స్ నివాళులు...




**జగిత్యాల జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**

రెవిన్యూ శాఖలో 30 ఏళ్లకు పైగా వీఆర్ఓ గా విశిష్ట సేవలు అందించి 25 మే 2026 న స్వర్గస్తులయిన గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె వాస్తవ్యులు తాండ్ర సత్య నారాయణ పెద్ద కర్మకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు హాజరై నివాళులర్పించారు శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఎల్ ఆర్ గార్డెన్స్ లో స్వర్గీయ తాండ్ర సత్యనారాయణ పెద్ద కర్మ ను అయన కుమారుడు సీనియర్ న్యాయ వాది తాండ్ర సురేందర్ ఆధ్వర్యంలో నిర్వ హించారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్ల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష...




**జగిత్యాల జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ న్యూ ఢిల్లీ వారు దేశ వ్యాప్తంగా నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్షను తేది 21 06 2026 (ఆదివారం) రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిముషాల వరకు (వికలాంగులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల 15 నిముషాల వరకు) నిర్వహిస్తున్నారు ఇట్టి ప్రవేశ పరీక్ష జగిత్యాల జిల్లా లోని మూడు (03) పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడుతుంది అందులో కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో (02) సెంటర్లు జగిత్యాల ప్రభుత్వ ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల యందు ఒక (01) సెంటర్ వీటిలో 807 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారు ఇట్టి పరీక్ష నిమిత్తం అవసరమైన ఏర్పాట్ల విషయమై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి హైదరాబాద్ దృశ్య మాధ్యమ సమావేశం శనివారం నిర్వహించారు ఇట్టి సమావేశంలో జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా విద్య శాఖ అధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుపరిండెంట్ ఇంజనీర్ టీజీ ఎన్పీడీసీఎల్ జిల్లా పంచాయతీ అధికారి జిల్లా ప్రజా సంభంధాల అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి జగిత్యాల పోస్టల్ అధికారి జగిత్యాల మున్సిపల్ కమిషనర్ జగిత్యాల అండ్ కొడిమ్యాల తహశీల్దార్లు నీట్ సిటీ కో ఆర్డినేటర్ జవహర్ నవోదయ విద్యాలయం కోరుట్ల ప్రిన్సిపాల్ సంభంధిత సెంటర్ సుపరిండెంట్ లు పాల్గొన్నారు

## శివకేశవులు వేరు కాదు...



బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ
**కోరుట్ల జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**

విశ్వాన్ని నడిపించే శివకేశవులు ఇద్దరూ వేర్వేరు కాదని మనం చూసే దృష్టిలో భావించే విధానంలో మాత్రమే తేడా ఉందని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ పేర్కొన్నారు సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞంలో భాగంగా ఆరవ కార్యక్రమంగా శ్రీ వామన మహాపురాణ ప్రవచన సప్తాహం శనివారం కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో ప్రారంభమైంది మొదట ప్రముఖ న్యాయవాది సమితి న్యాయ సలహాదారు తోకల రమేష్ దంపతులు గురువందనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా ప్రవచనం చేసిన డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ మాట్లాడుతూ కొందరు పరమాత్మను శివునిగా ఆరాధిస్తే మరికొందరు విష్ణుమూర్తిగా కొలుస్తారన్నారు ఎవరు ఏ రూపంలో పూజించినా అది సనాతన ధర్మంలో సమ్మతమేనని అయితే మా విధానమే గొప్పది మా దేవుడే గొప్పవాడు అనే సంకుచిత భావన సనాతన ధర్మానికి అవరోధమని పేర్కొన్నారు ప్రపంచానికి అవసరమైన అనేక ఆధ్యాత్మిక నైతిక సామాజిక విలువలను వేదవ్యాస మహర్షి అష్టాదశ మహాపురాణాలలో పొందుపరిచారని తెలిపారు పులస్త్య మహాముని నారద మహర్షికి వామనావతార విశేషాలను వివరించిన కథనే వామన మహాపురాణంగా ప్రసిద్ధి చెందిందని వివరించారు పురుషోత్తమ మాసంలో పురాణ శ్రవణం అత్యంత పుణ్యప్రదమని భక్తులకు ధర్మజ్ఞానం భగవద్భక్తి ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతాయని తెలిపారు సమాజంలో సత్సంకల్పాలు సద్గుణాలు పెంపొందించడంలో పురాణాల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు కాగా ఈ శ్రీ వామన మహాపురాణ ప్రవచన సప్తాహం ఈ నెల 12వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు వాసవి కళ్యాణ భవనంలో జరుగుతుందని భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని పురాణ శ్రవణ పుణ్యఫలాన్ని పొందాలని నిర్వాహకులు కోరారు ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్ పురాణ కమిటీ కన్వీనర్ చౌదరి సూర్యాకాంత్ వాసవి మాత ఆలయ చైర్మన్ పడిగెల పవన్ నిర్వహకులు భోగ శ్రీధర్ దొంతుల సుందర వరదరాజన్ గుండేటి భృగుమహర్షి పోటారి చిన్నరాజన్న వనపర్తి చంద్రం ఎనుగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లిలో ముమ్మరంగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు

**పెద్దపల్లి జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**



ఈ సందర్భంగా నిర్వహించిన సభలలో అధికారులు పలు కీలక సూచనలు చేశారు:శిథిలావస్థ ఇండ్లను ఖాళీ చేయాలి – మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్:రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు వెంటనే వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కమిషనర్ సూచించారు. పట్టణంలో ఎవరూ కూడా రోడ్లపైన, డ్రైనేజీలలో చెత్త వేయకూడదని, దీనివల్ల నీరు నిలిచిపోయి ఇళ్లలోకి చేరుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ యాక్ట్ 2019 నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలి – ఆర్డీఓ గంగయ్య:పట్టణంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ (SIR) ప్రక్రియకు ప్రజలందరూ పూర్తిగా సహకరించి, విజయవంతం చేయాలని ఆర్డీఓ గంగయ్య కోరారు.హెల్మెట్ తప్పనిసరి – టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్:వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణాల్లో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ స్పష్టం చేశారు.పంట మార్పిడి అవసరం – మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున:రానున్న కాలంలో ఎల్నినో ప్రభావంతో అనావృష్టి (కరవు) పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు సాంప్రదాయ పంటలకు భిన్నంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ముఖ్యంగా పామ్ ఆయిల్ పంటల సాగును ప్రోత్సహించాలని కోరారు.సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలి – కేవీకే సైంటిస్ట్ భాస్కరరావు:కృషి విజ్ఞాన కేంద్ర సైంటిస్ట్ భాస్కరరావు మాట్లాడుతూ.. రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని, అలాగే లాభసాటి కూరగాయల సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.కౌన్సిలర్లు, పెంజర్ల రాకేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు, నాంసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా చూస్తామని అన్నారు, తోట ఫణీంద్ర భూపతి మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి తోడ్పడుతామని పేర్కొన్నారు మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టాలని ప్రజలు శుభ్రత పాటించాలని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అలాగే బాలికల్లో HPV వ్యాక్సిన్ గురించి అవగాహన కల్పించారుఈ వార్డు సభల కార్యక్రమంలో, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్,కౌన్సిలర్లు రాకేష్, శ్రీనివాస్, ఫణీంద్ర భూపతి, సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్ఐ లక్ష్మణరావు, మున్సిపల్ ఏఈ సతీష్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్ ప్రారంభం

**- ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్ పంపిణీ చేసిన సీపీ గౌష్ ఆలం**

**కరీంనగర్ జూన్ 06 (ఉదయం ప్రతినిధి):**

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల రక్షణే ధ్యేయంగా కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అత్యంత రద్దీగా ఉండే బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అదుపు చేయడానికి, నిరంతరం పర్యవేక్షించడానికి నూతన ఔట్ పోస్ట్ బూత్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాలని సూచించారు. రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేక కూలింగ్ గ్లాసెస్ (కళ్ళద్దాలను) సీపీ అందజేశారు. తీవ్రమైన ఎండల నుండి సిబ్బంది తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. విధి నిర్వహణతో పాటు సిబ్బంది ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి గారితో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శిగా సుదవేణి మహేష్ నియామకం...



**కోరుట్ల జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**

నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు యాదగిరి బాబు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ డాక్టర్ వై అనూప్ రావు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పట్టణ బిజెపి అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ లతో కలిసి సుధవేణి మహేష్ గౌడ్ కి జిల్లా కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సుధవేని మహేష్ జిల్లాలో బిజెపి పార్టీని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు అనంతరం శుభవేణి మహేష్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కి సహకరించిన జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ పట్టణ బిజెపి అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ వెన్నంటి ఉన్న పట్టణ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్ మేకల గణేష్ గిన్నెల శ్రీకాంత్ రాగం శెట్టి సాయి అమృత్తి రమేష్ నారవేణి విజయ్ బాల్క ప్రేమ్ సాగర్ మండల నాయకులు అంబల్ల సుదర్శన్ సంకు నరేందర్ బొలిశెట్టి రాజేందర్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వరి కొయ్యలు కాల్చిన 8 మంది రైతులకు ఐదు వేల చొప్పున జరిమానా...



**కోరుట్ల జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని రాజారాం తండా గ్రామంలో వరి కొయ్యలను కాల్చిన 8 మంది రైతులపై ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు గ్రామపంచాయతీ సమక్షంలో జరిమానా విధించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి కే జాన్సన్ తెలిపారు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో వరి కొయ్యలు పంట అవశేషాలు కాల్చరాదని పలుమార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా గ్రామ పంచాయతీ ద్వారా కూడా వరి కొయ్యలు కాల్చకూడదని తీర్మానం చేయబడింది అలాగే వరి కొయ్యలు కాల్చినట్లయితే ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెంబర్ 27 జరిమానాలు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని రైతులకు ముందస్తుగా తెలియజేయబడింది అయినప్పటికీ రాజారాం తండా కి చెందిన భూక్య నంద్య నాయక్ లకావత్ రాములు లకావత్ భక్సయ్య భూక్య సంతోష్ కున్సోత్ రాజేష్ దేగావత్ రాజు లకావత్ తిరుపతి బానోత్ రాజు తమ వ్యవసాయ క్షేత్రాలలో వరి కొయ్యలను కాల్చినట్లు గుర్తించబడింది దీనిపై కథలాపూర్ మండల వ్యవసాయ అధికారి గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో విచారణ నిర్వహించి పర్యావరణ అటవీ విజ్ఞాన శాస్త్ర అండ్ సాంకేతిక శాఖ జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 27 నిబంధనల ప్రకారం ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు రైతులందరూ పంట అవశేషాలను కాల్చకుండా శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించి నేల సారాన్ని కాపాడడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి కోరారు భవిష్యత్తులో వరి కొయ్యలు లేదా ఇతర పంట అవశేషాలు కాల్చిన వారిపై నిబంధనల ప్రకారం కట్టిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు

## గంజాయి నిర్మూలనపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**- ప్రతి సర్కిల్‌లో ప్రత్యేక బృందాలు.. సమాచారదాతల నెట్‌వర్క్ బలోపేతం**

**పెద్దపల్లి, జూన్ 6: (ఉదయం కరస్పాండెంట్)**



గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో ప్రతి సర్కిల్ స్థాయిలో ప్రత్యేక డ్రగ్ కంట్రోల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కమిషనరేట్ స్థాయిలో యాంటీ నార్కోటిక్ బృందాలు పని చేస్తుండగా, అదనంగా ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలతో మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలపై నిఘా మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు తెలిపారు.గంజాయి సరఫరాదారులను గుర్తించేందుకు వినియోగదారులు, అనుమానాస్పద వ్యక్తులు, ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు చెప్పారు. పట్టణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు సమాచారదాతల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సమాచార సేకరణ చేపట్టి, అవసరమైన చోట ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వారు వెంటనే రామగుండం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేయడమే కాకుండా సమాజానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని, వాటి నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## ధర్మపురిలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తాం

**- గోదావరిలో మురుగునీరు కలవకుండా ప్రత్యేక చర్యలు**
**- పుష్కర భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**
**- డ్రైనేజీలను పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**ధర్మపురి,జూన్ 6 (ఉదయం ప్రతినిధి):**



ధర్మపురి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునికీకరిం చి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యంగా ఉండే విధం గా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. స్థానిక నాయకులు, ప్రజలు పూర్తి స్థాయి లో సహకరించాలని ఆయన కోరారు.శనివారం ఉదయం పట్టణంలో మంత్రి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కర ఘాట్లతో పాటు పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి,స్థానిక డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలోపరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాల నాటికి పట్టణాన్ని అన్ని విధాలా సిద్ధం చేస్తామన్నారు.ఈ పుష్కరా ల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తరపున అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తా మని హామీ ఇచ్చారు.పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తుల నమ్మకాన్ని కాపాడుతాం. పట్టణ మురుగునీరు గోదావరి నదిలో కలవకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి శాశ్వత పరిష్కారం చూపుతాం.పట్ట ణంలోని అంతర్గత డ్రైనేజీలను ఆధునికీకరించడంతో పాటు, మురుగునీటి మళ్లింపునకు శాశ్వత ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతగా పూర్తి చేయాలి...

**- అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి...**

**జగిత్యాల జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**

ప్రజాపాలన ప్రగతిపాలన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ సమావేశంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అభివృద్ధి అవసరాలు సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి అభిప్రాయాలు సూచనలు స్వీకరించారు సమావేశంలో జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి జగిత్యాల రూరల్ తహసీల్దార్ ఎంపిడివో సర్పంచ్ తో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు అలాగే గ్రామ పరిధిలోని మౌలిక వసతులు పారిశుధ్యం తాగునీటి సరఫరా వీధి దీపాలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించి అందిన వినతులు ఫిర్యాదులను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పూర్తయిన మొక్కజొన్న కొనుగోలు...



**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**

కోరుట్ల నియోజకవర్గంలో శనివారంతో యాసంగి పంట కాలానికి సంబంధించిన మొక్కజొన్న కొనుగోలు పూర్తయిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు దామరాజ్ పల్లి ఓబులాపూర్ గ్రామాల్లో శనివారం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అనంతరం జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఈ యాసంగి సీజన్ కు సంబంధించి మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేసిందని ఇది రికార్డ్ స్థాయి అని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తాము పగడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనతడుపుల పుష్పలత నర్సయ్య వైస్ చైర్మన్ ఇట్టేడి నారాయణరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏలేటి జలపతి రెడ్డి మాజీ ఎంపీపీ నల్ల రాజన్న మాజీ సర్పంచులు ముద్దం రాజేందర్ రెడ్డి చల్ల పద్మ లింగన్న నాయకులు సిరిపురం రవీందర్ మల్లయ్య గంగమల్లు మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచులు స్థానిక గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ స్టేట్ సెక్రటరీకి సన్మానం...



**కోరుట్ల జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ సెక్రటరీగా ఇటీవల నియామకమైన కొండ్లెపు అర్జున్ (మోచి) ని శనివారం కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా సర్పంచ్ ద్యాగ గంగాధర్ మాట్లాడుతూ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించాలని పార్టీ పటిష్టతకు పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బర్కం నర్సయ్య వార్డు సభ్యులు బర్కం బక్కన్న ఏనుగందుల రమేష్ బర్కం వెంకటేశ్వర్లు ద్యాగ వెంకన్న పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వన్యప్రాణుల సంరక్షణే ధ్యేయం




**- పారుపల్లి పెద్ద చెరువు వద్ద బర్డ్ వాక్, వన్యప్రాణుల అవగాహన కార్యక్రమం నిర్వహణ**
**- జీవ వైవిధ్య పరిరక్షణతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యం**
**- గ్రామస్తులు, యువతకు బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్ ద్వారా పర్యావరణ అవగాహన**

**పెద్దపల్లి, జూన్-06 (ఉదయం ప్రతినిధి)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా వన్యప్రాణులు, పక్షుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ అన్నారు. శనివారం ముత్తారం (మంథని) మండలంలోని పారుపల్లి గ్రామ పరిధిలో మైదంబండ బీట్, బేగంపేట సెక్షన్‌లో ఉన్న పారుపల్లి పెద్ద చెరువు వద్ద "బర్డ్ వాక్స్ అండ్ వైల్డ్ లైఫ్ అవేర్‌నెస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువతకు అడవుల్లో నివసించే వివిధ రకాల పక్షులు, వన్యప్రాణులు, జీవ వైవిధ్యం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో పక్షులు, వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జీవ వైవిధ్య పరిరక్షణ ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. అడవులు, చెరువులు, సహజ వనరుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు.కార్యక్రమంలో భాగంగా బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ అంశాలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి సంపద పరిరక్షణకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జె. తిరుపతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.కే. నహీదా పర్వీన్ (బేగంపేట), ఎస్.డి. రహమతుల్లా, ఎం. అమీరుద్దీన్, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎస్. మేఘరాజ్, టి. రామ్‌సింగ్, ఎ. మాధురి, పి. రంజిత, బయాలజిస్ట్ చంద్రకాంత్, పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, పోతారం, పారుపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువతతో పాటు మొత్తం 48 మంది పాల్గొన్నారు.

## యోగా పోటీల్లో కాంస్య పతకం సాధించిన మహిళా కానిస్టేబుల్‌కు సీపీ అభినందనలు



**- రామగుండం కమిషనరేట్‌కు గౌరవం తీసుకొచ్చిన శ్రీలత**

**పెద్దపల్లి, జూన్ 6: (ఉదయం కరస్పాండెంట్)**

ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగా విభాగంలో కాంస్య పతకం సాధించి రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు గుర్తింపు తీసుకొచ్చిన మహిళా కానిస్టేబుల్ శ్రీలతను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ఘనంగా సత్కరించారు.హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో మే 23న నిర్వహించిన 3వ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 35 నుంచి 45 సంవత్సరాల వయో విభాగంలో జరిగిన యోగా పోటీల్లో శ్రీలత ప్రతిభ కనబర్చి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించి పోలీస్ శాఖకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.